

## ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

4

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 30 । సెప్టెంబరు । 2025 । పేజీలు 4

# సద్దుల సంబరం

కథనాలు లోపలి పేజీల్లో



4

రెండు విడుతలలో
ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలు
నోడల్ అధికారుల నియామకం
కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



# మోగిన నగారా





## వినాయక నగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 29. (ప్రజాజ్యోతి)
వినాయక నగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు కామారెడ్డి లోని వినాయక నగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయడం చేయడం జరిగింది ప్రతి సంవత్సరం ఆనవాయితుగా మహిళలందరూ సామూహికంగా పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం వినాయక నగర్ కాలనీ ప్రత్యేకత మహిళలు సామూహికంగా బతుకమ్మలు ఆడుతూ సంబరాలు జరుపుకోవడం కాలనీ ఐక్యతకు నిదర్శనం ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం కోశాధికారి సునీల్ కుమార్ రాజు శ్రీనివాస్ రంజిత్ రెడ్డి తిరుపతిరెడ్డి అడ్వకేట్ తిరుపతి ప్రవీణ్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ రామకృష్ణ నరసయ్య కమలాకర్ రెడ్డి సోలార్ రమేష్ దత్తు లక్ష్మీరాజ్యం మహేష్ రమేష్ నరసయ్య భాను వెంకటేశం ఆకుల సంజీవ్ మరియు కె శ్రీనివాస్ విజయపాల్ రెడ్డి మరియు నరసింహారెడ్డి మరియు భూమేష్ యాదవ్ సబ్బని ప్రవీణ్ ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)
రాజంపేట మల్టీస్పెక్స్ లిస్ట్ హాస్పటల్ డాక్టర్ విట్టం సిద్దిరాములు కుటుంబ సభ్యుల సమేతంగా హాస్పటల్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని బతుకమ్మను ఎత్తుకున్నారు. ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## ప్లాస్టిక్, పేపర్ ప్లేట్లకు స్వస్తి

### పర్యావరణ పరిరక్షణకు మామిడాల రమేష్ వినూత్న ప్రదర్శన



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29
బీబీపేట మండల కేంద్రంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్ర నగర్ కాలనీలో జై భవాని ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం జరపబడింది. ఇట్టి అన్నదాన కార్యక్రమం లో మామిడాల రమేష్ మాట్లాడుతూ నేను ఒక్క అడుగు ముందుకు వేస్తూ నా వంతు పర్యావరణాన్ని రక్షించాలని ఈరోజు నుండి ప్లాస్టిక్ ను మరియు పేపర్ ప్లేట్స్ ను వాడవద్దని కోరుతూ బిబిపేట మండలంలోని మొట్టమొదటిసారిగా మొదటి వ్యక్తిగా మామిడాల రమేష్ ఇట్టి అన్నదానానికి తను తన ఇంటి నుండి స్టీల్ ప్లేటు మరియు స్టీల్ గ్లాసు తీసుకొని వచ్చి తన ప్లేట్లోనే అన్న ప్రసాదము తీసుకొని తినడం జరిగింది. నన్ను చూసి ఇకనైనా నాతోపాటు ఒక్కరైనా మారుతారని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. నా వంతు ప్రయత్నం నేను చేస్తున్నాను అని ఇలా ప్రతి ఒక్కరూ మారి ప్లాస్టిక్కు పేపర్ ప్లేట్లను వాడడం బంద్ చేసి వాతావరణంలో జరిగే కాలుష్యాన్ని నివారిస్తామని ఆయన మండలంలోని ప్రజలకు సందేశాన్ని విన్నవించారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండలంలోని గోపాల్ పేట్,ఆత్మకూర్,జలాల్ పూర్,నాగిరెడ్డిపేట్ తదితర గ్రామాల్లో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి మహిళలు వాడ వాడల బతుకమ్మ ఆడారు.కాగా మంగళవారం పూర్తి స్థాయిలో అష్టమి తిథి ఉండడం వల్ల మరికొన్ని గ్రామాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకొనున్నారు.అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.చిన్న ఆత్మకూరు గ్రామంలో బతుకమ్మ సంబరాలలో నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబరాలు





కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి లింగాపూర్ నరసన్నపల్లి గర్గుల్ తిమ్మక్ పల్లి కోటల పల్లి వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయడం జరిగింది బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం కామారెడ్డి గ్రామాలు ప్రత్యేకత మహిళలు సమేతంగా బతుకమ్మలు ఆడుతూ సంబరాలు జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనం ఉదయం నుండి పండగ వాతావరణం లో మండలంలోని ప్రతి ప్రాంతం అలంకరించబడింది మహిళలు రంగురంగుల పూలతో పెద్ద సైజులు బతుకమ్మలను తయారు చేసి భక్తి మరియు ఆనందంతో ఉత్సవాలలో పాల్గొని మహిళలు పాటలు పాడుతూ నృత్యాలతో సంబరాలు జరిపారు మార్పి వేడుకల అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను విభజన చేసి పండుగకు ముగింపు చేర్పించారు ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలలో మహిళలు యువతలు పాల్గొని పండుగకు సర్వ జనినీతను చేకూర్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మ సంబరాలు



భిక్కనూరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను మరోమారు వెలుగెత్తి చాటారు.ప్రకృతి చూపించిన కోపాన్ని ఆటపాటలతో శాంతింప చేసి, సోమవారం ఒక్క చినుకు కూడా వర్షం లేకుండా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.బతుకమ్మ పాటల తో పల్లెలు పాడి, పంటలతో, పశు సంపదలతో బాగుండాలని, రైతుకు ప్రకృతి సాయంగా ఉండాలని, పాటలు పాడుతూ, బతుకమ్మను సాగనంపడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల లో పెద్ద ఎత్తున మహిళలతో సందడిగా మారింది.చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి.గ్రామ పెద్దలు తగు జాగ్రత్తలు తీసుకొని బతుకమ్మను సాగనంపారు.



## వైభవంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం తెలంగాణ సంప్రదాయం ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగ వైభవంగా జరుపుకోబడ్డది. ఉదయం నుండే పండుగ వాతావరణంతో మండలంలోని ప్రతి ప్రాంతం అలంకరించబడింది. మహిళలు రంగురంగుల పూలతో పెద్ద సైజులో బతుకమ్మలను తయారు చేసి, భక్తి మరియు ఆనందంతో ఉత్సవాలలో పాల్గొన్న మహిళలు పాటలు పాడుతూ, నృత్యాలతో సంబరాలు జరిపారు. మొదటి వేడుకల అనంతరం, స్థానిక బొబ్బిలి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి పండుగకు ముగింపు చేర్పించారు. ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొని పండుగకు సార్వజనీనతను చేకూర్చారు.

## భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి
కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి మరియు బిక్నూర్ పాఠశాలలకు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పి .ప్రవీణ్ కుమార్ మరియు టి.రాజు లు విద్య బోధనలు లో కాస్ట్ మరియు నో కాస్ట్ మెటీరియల్ తో బోధనాభ్యాస సామాగ్రి తయారీ,విద్యాబోధనలో డిజిటల్ వనరుల వినియోగం చేస్తున్నందున వీరికి ప్రతిష్టాత్మక జెట్ (జతదర ఎడ్యుకేషన్ టెక్నాలజీ )ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు – 2025 ను హైదరాబాదులోని హరిహర కళా భవన్ లో ముఖ్య అతిథి వింగ్ కమాండర్ ఆంటోనీ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది ఉపాధ్యాయులు ఎంపిక చేశారు. ఈ అవార్డు కింద ప్రశంసా పత్రంతో పాటు 5000 రూపాయల రివార్డు అందుకున్నారు.

# పోయిరా బతుకమ్మ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 29 (ప్రజా జ్యోతి)
"తంగేడు పూలమ్మ చందమామ బతుకమ్మ పోతుంది చందమామ పోతే పోతివి గాని సందమామ మళ్ళీ ఎప్పుడొస్తావు చందమామ యాడాదికోసారి చందమామ నువ్వు వచ్చిపో మమ్మ చందమామ"
అంటూ నిజామాబాద్ రూరల్ మండలాలలో ప్రతి ఇంట్లో సద్దుల బతుకమ్మ రోజు పండగ సందడే ఉంది. పొద్దు వాలిందంటే ఏ దిక్కు చూసినా బతుకమ్మ ఆటలే కనిపిస్తున్నాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఊరు వాడలన్నీ మురిసిపోయాయి. గౌరమ్మ ఒడి చేరిందని చెరువుగట్లన్నీ ఆనందంతో ఉప్పొంగాయ్. పల్లె పట్నం తేడా లేకుండా అన్నిచోట్ల సద్దుల బతుకమ్మని ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మను సాగనంపడానికి ఆడబిడ్డలంతా అత్త ఇంటి న నుంచి పుట్టింటికి వచ్చారు. పొద్దు పొడవక ముందే ఇల్లు వాకిలి సర్దుకొని పట్టుబట్టలతో అందంగా ముస్తాబయి. ఆలోపే అన్నదమ్ములు వాళ్లకోసం చేను, చిలకలకు వెళ్లి చెరువుకుంటలలో రంగురంగుల పువ్వులు తెచ్చి అక్కాచెల్లెళ్లకు అందించారు. అన్నదమ్ములు తెచ్చిన గునుగు, గుమ్మడి, తంగేడి, సీత జడ, చామంతి, గోరింట, ముద్దబంతి, టేకు పువ్వు, వివిధ రకాల పువ్వులతో అందంగా బతుకమ్మని పేర్చిన. ఆడబిడ్డలు రాగి పళ్లెం లేదా తాంబూలంలో గుమ్మడి ఆకులు పేర్చి పసుపు కుంకుమలు తల్లి ఆ తర్వాత బతుకమ్మను పేర్చారు. గోపురంగా పేర్చిన బతుకమ్మ పైన గుమ్మడి ఆకు పెట్టి పసుపుతో చేసిన గౌరమ్మని ఉంచారు. సాయంత్రం కల్లా వీధుల్లోకి చేరి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అర్ధరాత్రి వరకు ఆడి పాడి పోయిరా గౌరమ్మ అంటూ సాగనంపారు.



### రెండు బతకమ్మలు

సద్దుల బతుకమ్మ రోజు రెండు బతుకమ్మలు చేస్తారు ఆడబిడ్డలు. ఆడబిడ్డ కు పెళ్లి చేసి అత్తారింటికి పంపేటప్పుడు తోడుగా మరొక్కరిని పంపుతారు. అచ్చం అలానే బతుకమ్మని కూడా సాగనంపారు. పెద్ద బతుకమ్మను తల్లిగా, చిన్న బతుకమ్మను కూతురుగా అనుకొని పాటలు పాడుతూ సాగనంపారు.

### ప్రసాదాలు

సద్దుల బతుకమ్మ రోజు వాయినాలు ఇచ్చుకునేందుకు పెసల్లు బియ్యం పిండితో సత్తు మలిద ముద్దులు తయారుచేసి బతుకమ్మ సాగనంపాక ఒకరికొకరు ఆ చేసిన పొడులను పంచిపెట్టుకొని ఆరగించారు. 4



## భవాని యూత్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

నిజామాబాదు రూరల్: సెప్టెంబర్, 29 (ప్రజా జ్యోతి)
ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించిన పోచమ్మ బోనాలు. గ్రామ యువత గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ ప్రజలందరూ మంచి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించామని గ్రామ యువత మహిళలు గ్రామ ప్రజలు తెలిపారు.

## వైన్ షాపునకు తొలి దరఖాస్తు సమర్పణ



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 29 (ప్రజాజ్యోతి)
వైన్ షాపులకు దరఖాస్తులు సోమవారం నుండి స్వీకరిస్తున్న దృశ్య మొదటి దరఖాస్తు సిరికొండ మండలం మైలారం గ్రామానికి ఎస్ఎల్ నెంబర్ నిజామాబాద్ 091 కోసం గినిజుపల్లి ధన శ్రీనివాస్ రావు తన మొదటి దరఖాస్తును ఇవ్వడం జరిగింది. జిల్లాలో 102 షాపులకు మొదటి దరఖాస్తు స్వీకరించామని భీంగల్ ఎక్సైజ్ సీఐ ప్రకటన ద్వారా తెలిపారు. నిషేధ, ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఏవైనా సందేహాలు ఉంటే 8712658976 లేదా 8309045846 నంబర్లలో సంప్రదించవచ్చని అన్నారు.

## దూపల్లి లో మహా జనసభ



రెంజల్, సెప్టెంబర్ 29 ( ప్రజాజ్యోతి ) :
రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో గల సొసైటీ ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో జమ ఖర్చులను చదివి వినిపించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రైతులు సిబ్బందికి తెలియజేసారు. సభ్యత్వం లేని వారు నూతనంగా సభ్యత్వం తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ చెర్మన్ భూమా రెడ్డి,పల్లె కాశం సాయిలు, రాజారెడ్డి, గంగాధర్,ప్రతాప్ రెడ్డి,సాయిలు,రాజ్ కుమార్, వరలక్ష్మి,జీవన్ రెడ్డి, సాయన్న,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురానికి 10 వేల వితరణ

నిజాంబాద్ రూరల్: సెప్టెంబర్, 29 (ప్రజా జ్యోతి)
సిరికొండ శ్రీలొంక రామ లింగేశ్వర ఆలయంలో త్రితల రాజగోపురం నిర్మాణానికి. మండల కేంద్రానికి చెందిన దువ్వూరి నాగ రాణి మహేష్ రెడ్డి, సోమవారం తమవంతుగా నిర్మాణానికి 10వేల రూపాయల నగదును, ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. దేవుని గుడి త్రీతల రాజగోపరానికి తమ వంతు సహాయం అందించిన నాగమణి మహేష్ రెడ్డికి కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎక్కకుంట తండాలో కబడ్డీ టోర్నమెంట్

గాంధారి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)
దసరా పండుగ వేడుకలలో భాగంగా ఎక్కకుంట తండాలో సోమవారం కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గౌరారం 'ఏ' జట్టు విజేతగా నిలవగా, గౌరారం 'బి' జట్టు రన్నరప్‌గా నిలిచింది.విజేత జట్లకు కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మేల్దే లక్ష్మన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందడమే కాకుండా యువతలో క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.ఇ.టి అశోక్, అంజి, అర్జున్, ఉత్తమ్, రామ్ రాజు, రాందాస్, దీపచంద్, ప్రేమసింగ్ తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన తాండవాసులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు

## పీఆర్ డిఈఈ గిరిధర్ పదవి విరమణ సన్మానం

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి):
పంచాయతీ రాజ్ శాఖలో డీఈఈ గా విధులు నిర్వహించిన గిరిధర్ పదవి విరమణ సన్మాన మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని పంచాయతీ రాజ్ డిఈ.పదవి విరమణ పొందుతున్న గిరినీ పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ధారబోయిన కృష్ణ,దేశబోయిన సాయిలు, రాజు,బిట్ల మురళి,చెట్టుకింద శ్రీనివాస్,వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు దేవి సింగ్, సంతోష్ గౌడ్,సొసైటీ డైరెక్టర్ కిషన్ నాయక్ మిషన్ భగీరథ ఏఈ.వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.



## సరస్వతి అవతారంలో దర్శమిచ్చిన దుర్గాదేవి

గాంధారి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)



గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం 8వ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విద్యా, జ్ఞానాల దైవమైన సరస్వతి రూపంలో అలంకరించబడిన అమ్మవారిని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ప్రతిరోజూ కొత్త అవతారంతో అలరించే పోతంగల్ కలాన్ దుర్గాదేవి ఆలయం మండలంలోనే కాకుండా సమీప గ్రామాల్లోనూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కమిటీ సభ్యులు అధ్వర్యంలో ప్రతిరోజూ విశేషంగా అమ్మవారి అలంకరణలు చేయడంతో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ కర్మకాండలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం దేవికి కర్పూరహారతులు సమర్పించగా, ఘనంగా మంగళారతులు జరిగాయి. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. "ప్రతిరోజూ కొత్త రూపంలో అమ్మవారి అలంకరణలు చూడటమే మా అదృష్టం. సరస్వతి దేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొంటాయి" అని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

గాంధారి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను పేర్చి వాడవాడలా బతుకమ్మ ఆడారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను మంగళగీతాల మధ్య ఆడుతూ పాటిస్తూ సాంప్రదాయంగా జరుపుకున్నారు.మంగళవారం అష్టమి తిథి నేపథ్యంలో కొన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను మరింత వైభవంగా జరుపుకోనున్నారు. అనంతరం గ్రామాల చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.







## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఎల్లారెడ్డి సెప్టెంబర్-29(ప్రజా జ్యోతి)
ఒక్కేసి పువ్వేసి చందమామ పున్నమ్మా పున్నమ్మా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ భక్తిశ్రద్ధలతో మహిళల పాటలు ఆటలతో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రధాన వీధుల్లో మహిళలు బతుకమ్మ పాటలతో ఆటలతో అలరించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు.
మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..
ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగాయి. కళ్యాణి, వెళ్ళుట్ల, తిమ్మారెడ్డి, అన్నాసాగర్, అజామాబాద్, బిక్కనూర్, శివ్వాపూర్, అడవిలింగాల్, లక్ష్మపూర్, రుద్రారం, జంగమయ్యపల్లి, తిమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, మల్కాపూర్, శివ్వానగర్, మాచాపూర్, మల్లయ్యపల్లి సాతెల్లి, సోమార్పేట్, మౌలాన్ ఖేడ్ తో పాటు మిగతా గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లోని కూడళ్లలో బతుకమ్మలను ఉంచి మహిళలు ఆడిపాడారు. అనంతరం గ్రామాల్లోని పొలిమేరలలో ఉన్న బతుకమ్మను నిమజ్జనం చేశారు. వాయినాలు పంచుకొని సల్లంగా చూడు బతుకమ్మ అంటూ ఇంటికి వెనుదిరిగారు. ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## బీజేపీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవేందర్

ఎల్లారెడ్డి,సెప్టెంబర్- 29 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నేత బత్తిని దేవేందర్ కు ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు నీలం రాజులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా బాధితులు అప్పగించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా అధ్యక్షులకు, బిజెపి కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పతిష్టను ఎల్లవేళల కృషి చేస్తానని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించి బిజెపి జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు.

## 40 ఏళ్లుగా.. ఆరడుగుల బతుకమ్మ ..

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామానికి చెందిన సాయిలు 40 ఏళ్లుగా 6 అడుగుల పెద్ద బతుకమ్మను తయారు చేస్తున్నారు. బతుకమ్మను ఆదరిస్తూ గ్రామంలోని ఇప్పటివరకు అతిపెద్ద బతుకమ్మగా పేర్చి ఆకర్షనీయంగా నిలిచారు. ఆ గ్రామంలో ఒకరి కంటే ఒకరు పోటీ పోటీగా పేర్చిన ఇప్పటివరకు అతని కంటే పెద్దగా ఎవరు పీల్చలేరు. దివ్యాంగుడైన సాయిలు ఆడపిల్ల పుట్టాలని 1985లో మొదటి సారి బతుకమ్మను పేర్చినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు క్రమం తప్పకుండా బతుకమ్మను పూజిస్తున్నారు. మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మను నిర్వహించాగా ఈ గ్రామంలో మాత్రం మంగళవారం దుర్గాష్టమి రోజు బతుకమ్మ నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది.



## జనగామలో బతుకమ్మ పండగ ఉత్సవాలు

బిబిపేట మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29.
బిబీపేట మండలం జనగామ గ్రామంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. తీరోక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు నూతన వస్త్రాలు ధరించి సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటలాడారు. చివరి రోజైనా సద్దుల బతుకమ్మ రోజు ప్రతి ఒక్క మహిళ నూతన వస్త్రాలు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మోగిన నగారా

## రెండు విడుతలలో ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలు నోడల్ అధికారుల నియామకం

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 29. (ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.
స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో 2 పేజ్ లలో జడ్పిటిసి, ఎంపిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పిఓ, ఓపిఓ, ఆర్ఓ మరియు ఏఆర్ఓలకు మొదటి విడత శిక్షణ ఇవ్వడం జరిగిందని, జిల్లాస్థాయి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలను ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించామని, ఎంసీసీ నిబంధనలు ఉల్లంఘన కలుగకుండా ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, జిల్లాలో అవసరమైన బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని జిల్లాలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరగకుండా ప్రణాళిక బద్ధంగా జెడ్పిటిసి ఎంపిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను జిల్లాలో సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్%ిౖ% జెడ్పి సిఇఓ చందర్ నాయక్ , జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా రవాణా అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.
అంతకుముందు జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు మరియు సంబంధిత ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో తక్షణమే జిల్లాలో (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.
ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయడానికి నోడల్ అధికారులు పటిష్టంగా అమలుకు పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గోడలపై రాజకీయ వ్రాతలు, ఫ్లెక్సీలు వంటివి తొలగించాలని నియమావళి ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

### ఆర్డీఓ పార్థ సింహారెడ్డి

ఎల్లారెడ్డి సెప్టెంబర్-29(ప్రజా జ్యోతి)
పంచాయతీరాజ్ శాఖ డీ ఈ గా పదవీ విరమణ పొందిన గిరి సేవలు అభినందనీయమని ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి కొనియాడరు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎల్లారెడ్డి పంచాయతీ శాఖ డీఈ గిరి పదవి విరమణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ%ొ%పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరని అన్నారు. గిరి తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. ఆయన తన ఉద్యోగ ప్రస్థాన కాలంలో నిబద్ధతతో కూడిన సేవలందించారని, చాలా మందికి ఆదర్శంగా నిలిచారని గుర్తుకు చేశారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ డీ ఈ గా పదవీ విరమణ పొందిన గిరి మాట్లాడుతూ.. తన 40 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానం లో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని తెలిపారు. తన ఉద్యోగ ప్రయాణంలో అనేకమంది ప్రజలు, కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలు ఏర్పడ్డాయని గుర్తుకు చేశారు. అందరి సహకారంతో విజయవంతంగా తన ఉద్యోగ ప్రస్థానం కొనసాగిందని సంతృప్తిని వ్యక్తం చేశారు. తనకు ఉద్యోగ సమయంలో సహకరించిన తన భార్య, కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం గిరిని వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు.. పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

